19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## చిన్న హనుమాన్ జయంతికి పటిష్ట భద్రత

- ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి
- సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 900 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బందోబస్తును 6 సెక్టార్స్ గా విభజించి 3 షిఫ్టుల పద్ధతిన విధులు

2లో

## పోలీసుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు

- రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 : దేశంలో ఎక్కడా లేనివిధంగా పోలీసుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీసుల పిల్లలకు ప్రత్యేకంగా స్కూల్ ను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణకే దక్కుతుంది. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది అని పేర్కొన్నారు.పోలీసుల విధి నిర్వహణ కత్తిమీద సాములాంటిది. వారి త్యాగాలకు మనం వెల కట్టలేం. మనం ప్రశాంతంగా ఉంటున్నామంటే దానికి కారణం పోలీసులే. వారి కోసం మనమేం చేసిన తక్కువే అని స్పష్టం చేశారు.పోలీసుల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే పదేళ్లలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ దేశంలోనే అత్యుత్తమ స్కూల్స్ లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేస్తాం అన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ కు ధీటుగా ఈ పాఠశాలను తీర్చి దిద్దుతాం అని అన్నారు.ఇక్కడ చదువుకునే విద్యార్థులను అకడమిక్స్ తో పాటు అన్ని రంగాల్లోనూ మెరుగ్గా రాణించేలా ప్రత్యేక శిక్షణ

2లో

## జగిత్యాల అభివృద్ధికి సంజయ్ ప్రత్యేకంగా చేసిందేమిటి..?

- నైతిక విలువల గురించి మాట్లాడితే సంజయ్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారు..?
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** జగిత్యాల అభివృద్ధికి సంజయ్ ప్రత్యేకంగా చేసిందేమిటని, నైతిక విలువల గురించి మాట్లాడితే సంజయ్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సూచనల మేరకు అంబేద్కర్ విధానాలను సమాజానికి తెలిపేందుకు గ్రామాల్లో జై బాపు..జైభీమ్... జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఏం చేశారో చెప్పాలని, విధానపరమైన అభివృద్ధి తప్పా, నియోజకవర్గంలో ప్రత్యేకం చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాత, తండ్రుల నుంచి తమది కాంగ్రెస్ పార్టీ అని మాట్లాడిన ఎమ్మెల్యే మొదట కాంగ్రెస్ను ఎందుకు వీడి ఇతర పార్టీలో ఎందుకు చేరారో చెప్పాలన్నారు. మీకు అవకాశం వస్తే ఓ పార్టీ లేదంటే మరో పార్టీనా అని విమర్శించారు. గతంలో తాను పార్టీ మారినప్పుడు పార్టీ సభ్యత్వానికి, మంత్రి పదవికి రాజీనామా చేశానని, అప్పుడు పార్టీ ఫిరాయింపులచట్టం అమలులో లేదని, తాను ప్రతిపక్షంలో ఉండి కూడా జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించానన్నారు. గత పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలోనే ఉన్నానని, పార్టీ మారలేదని తనను పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అయ్యానన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల సైనికుడిగా పార్టీ ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నానని, రాజ్యాంగ పరిరక్షణ కోసం తాను మాట్లాడుతున్నానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిదంటే కార్యకర్తల శ్రమఫలితమేనని, కార్యకర్తలకు మనోధైర్యం చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని, రాహుల్గాంధీని ప్రధానమంత్రి చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గాజెంగి నందయ్య, రాధాకిషన్, గుంటి జగదీశ్వర్, గాజుల రాజేందర్, ముకస్సర్ అలీ నేహల్, రఘువీర్ గౌడ్, భీరం రాజేష్, గుండా మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు

- -రూ.25లక్షల విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం
- -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** అంతర్ జిల్లా దొంగ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు, నిందితుని వద్ద నుండి రూ.25లక్షల విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడైన బక్క శెట్టి కొమురయ్య అలియాస్ రేగుల అజయ్కుమార్ జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారాం గ్రామానికి చెందిన వ్యక్తి అని, నిందితుడు జగిత్యాల టౌన్ పరిధిలో 7 దొంగతనాలు, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో 1 దొంగతనం చేశాడని తెలిపారు. నిందితుడు అతిగా మద్యం సేవించి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతుండే వాడని, నిందితున్ని గురువారం సాయంత్రం కొత్త బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీలు



2లో

## వంద కోట్ల వ్యాపారానికి చేరుకోవాలి

- -జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** జగిత్యాల గాయత్రి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఈ ఏడాది వందకోట్ల వ్యాపార టర్నోవర్ కు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆకాంక్షించారు. గురు వారం గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా ప్రస్థానాన్ని ప్రారంభించిన గాయత్రి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంకు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించి, కర్ణాటక మహారాష్ట్ర లకు విస్తరించ తలపెట్టడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా గాయత్రి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధి వెనుక బ్యాంకు సీ.ఇ.వో, సిబ్బంది కృషి,పట్టుదల వున్నాయన్నారు. భవిష్యత్తులో గాయత్రి బ్యాంకు మరింత అభివృద్ధిని సాధించాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజెర్ రాంకుమార్ మాట్లా డుతూ ఖాతాదారుల సమస్యల పరిష్కా రంలో గాయత్రి బ్యాంక్ అగ్రస్థానంలో ఉందన్నారు. నిరార్ధక ఆస్తుల నిర్వహణలో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పనితీరు అద్భుతమని ప్రశంసించారు.గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి కోపరేటివ్ అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ జి.ఎం శ్రీలత, జిల్లా సహకర శాఖాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ బి.సుజాత, సహకార శాఖ సిబ్బంది, గాయత్రి బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ప్రారంభమైన పోచమ్మ కొలుపు ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** రామగిరి మండలం కల్వచర్లలో గురువారంపోచమ్మకొలుపు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడురోజులు హెూమం,పోచమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన, కొలుపు ఉత్సవాలు నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం వేద బ్రాహ్మణులచే హెూమం, అమ్మవార్లు, పోతురాజుల శిలా విగ్రహాల పూజ, ప్రతిష్ఠాపన కార్యక్రమం. సాయంత్రం పంబాల పూజరుల పూజ, శనివారం పంబాల పూజార్ల ఇల్లు తిరుగుడు అమ్మవారి పేరున చల్లా, అంబలి, నూనే, అమ్మవారికి నైవేద్యం బోనం కోసం బియ్యం, పసుపు, కుంకుమలు సేకరించి అమ్మవార్లకు సమర్పణ. బొడ్రాయి ముందు పోచమ్మ కొలుపు కార్యక్రమం పద్మ పట్నం - బోనం - కథ - సాయంత్రం ఘటంకుండ, బలి చాటాలో సర్వుతో, పంబాల అమ్మవారి వేషంతో ఊరి పొలిమేర చుట్టూ సర్వు చల్లుతూ తిరుగుడు.రాత్రి ఊరు కట్టడి. తెల్లవార్లూ పోచమ్మ భారతి, కథ. ఆదివారం ఉదయం గావుపిల్లా, అమ్మవార్లను సాగనంపుడు, పోచమ్మ మొక్కులు, జాతర జరుగును. గ్రామంలోని ప్రజలందరూ కుల సంఘ నాయకులతో భాగస్వామ్యమై ఖర్చులు భరిస్తూ ఏర్పాట్లను చేశారు.

## పోలీసుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు

**మొదటి పేజీ తరువాయి...**ఇస్తాం. హెూంగార్డు నుంచి డీజీపీ పిల్లల వరకు అందరికీ ఇక్కడ చదువుకునే అవకాశం కల్పించాం స్పష్టం చేశారు.విద్య, వైద్యంపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతాం అని పేర్కొన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో చదివే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దుతాం.ఈ స్కూల్ నిర్మాణానికి ఎంతో మంది దాతలు ముందుకొస్తున్నారు. వారికి ప్రభుత్వం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ స్కూల్ నిర్వహణలో అందర్నీ భాగస్వామ్యం చేసి...గొప్ప స్కూల్‌గా తీర్చిదిద్దుతాం అని స్పష్టం చేశారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు

**మొదటి పేజీ తరువాయి...**చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా తిరుగుతున్న కొమురయ్యను అదుపులోకి తీసుకోని విచారించామని, అతని వద్ద బంగారు ఆభరణాలు పట్టుబడ్డాయని తెలిపారు. నిందితుని వద్ద నుండి రూ.25లక్షల విలువ గల 28.6 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు కిరణ్ కుమార్, గీత, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు విశాల్, జీవన్, మల్లేష్, గంగాధర్, సంతోష్, రాజిరెడ్డిలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి రివార్డు అందించారు.ఈ సమావేశంలో డిఎస్పీ రఘు చందర్, సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు కిరణ్ కుమార్, గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రత రక్తహీనత నివారణ కార్యక్రమ నిర్వహణ



**చురకలు ప్రతినిధి జగిత్యాల రూరల్,ఏప్రిల్, 10 :** మండల్ వెల్దుర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ లావణ్య ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం శిశువు లలో ఇన్ఫెక్షన్లను నివరించడానికి చేతులు కడుక్కోవడం పరిశుభ్రతలపైన తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. వెల్దుర్తి ప్రాథమికోన్నత పాఠశాల కిషోర బాలికలకు గర్భిణీలకు రక్తహీనత నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత ,అంగన్వాడీబీటీచర్ నీరజ ,ఆయా పద్మ ,గర్భిణీలుబీ బాలింతలు రెండు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు ,కిషోర్ బాలికలు' గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# చిన్న హనుమాన్ జయంతికి పటిష్ట భద్రత

**మొదటి పేజీ తరువాయి...** కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చిన్నహనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనా నికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.ముఖ్యంగా దేవస్థానం, మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాటలను పరిశీలించి అదికారులకు పలు సూచనలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలి. హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు రఘు చందర్, రాములు, రంగారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సిఐలు రవి ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ ,అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, వివిధ జిల్లాలకు చెందిన సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు

**-రూ.46 లక్షలతో నిర్మించిన నవజాత శిశు కేంద్రం ప్రారంభం**

**-రూ.55 లక్షలతో 40 పడకల ప్రత్యేక వార్డు ఏర్పాటు**

**-రూ.12 లక్షలతో ఆసుపత్రిలో మెకానైజడ్ లాండ్రీ సిస్టం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఐఓసిఎల్ సౌజన్యంతో రూ. 46 లక్షలతో పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవ జాత శిశు కేంద్రం, రూ.55 లక్షలతో ఏర్పాటు చేసిన 40 పడకల ప్రత్యేక వార్డు, రూ.12 లక్షలతో కొనుగోలు చేసిన మెకానైజడ్ లాండ్రీలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక అధి కారులతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. రూ. 3 లక్షలతో రోగుల సౌకర్యార్థం 5 ఒపి కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద అందించిన 10 వార్మర్స్, 2 డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్, సక్షన్ ఆపరేటస్, బబ్ల్ సి పాప్, వెంటిలేటర్, పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలతో నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేసినందున ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటున్నారని, రిస్క్ కేసులను, ప్రీ మెచ్యుర్డ్ ప్రసవాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నా రని అన్నారు. ప్రసవాల సంఖ్య నెలకు 200 కు పైగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్ర హిత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా అవుట్ పేషెంట్ సంఖ్య 700కుపెరిగిం దని,రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కంటి శస్త్ర చికిత్సలు, దంత శస్త్ర చికిత్సలు, జనరల్ ఫిజియన్, ఆర్థో శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహిఇస్తున్నామని, ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టిఫ్ఫా స్కానింగ్ అందుబాటులో ఉందని, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డయాలసిస్ కేంద్రం ద్వారా రోజుకు 15 మంది లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో తమ డబ్బును వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిని నిత్యం తనిఖీ చేసి వైద్య సేవలు మెరుగ్గా అందేలా కలెక్టర్ శ్రీహర్ష ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు నూగిళ్ల మల్లయ్య, భూషణ్వేనా సురేష్ గౌడ్, భూతగడా సంపత్,ఉప్పు రాజు,కదర్ల శ్రీనివాస్, కూర మల్ల రెడ్డి, బండారు రామూర్తి, సందవేనా రాజేందర్, సయ్యద్ మస్రత, బొడ్డుపల్లి శ్రీనివాస్, జెగదీష్,అంబ్రెష్, శ్రీకాంత్, ఏడల్లి శెంకర్,సుధాకర్ రెడ్డి, సునీల్,ల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ




**చురకలు విలేకరి,కోరుట్ల, ఏప్రిల్10 :** జిల్లా విద్యాధికారి జగిత్యాల ఆదేశాల ప్రకారం కోరుట్ల మండలం లోని ప్రాథమికొన్నత పాఠశాలలను ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వివిధ ఈ కాంప్లెక్స్ పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కోరుట్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోహనరావుపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కోరుట్ల మండల విద్యాధి కారి గంగుల నరేశం సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థుల మధ్య పరస్పర అవగాహనా, సోదర భావం ఉన్నత పాఠశాలలో వనరులు, ఐఎఫ్పి ప్యానెల్స్, ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ మొదలగు వాటిని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. ఆనందరావు,నల్ల భూమయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు బి. సుమలత, యుపిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు నాగుల నరహరి, ఫార్జానాబేగం, పోగుల అంజయ్య,ఉదయరూప, మొహ మ్మద్ వాజీద్,అజం,సిఆర్‌పిలుగంగాధర్, దేవేందర్,జ్యోతి,మన్వితలు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల గులాబీ పండుగ సభను విజయవంతం చెయ్యాలి




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. వరంగల్ లో లక్షలాది మందితో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో కోరుట్లఅసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి,పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డా.సంజయ్.. ఏప్రిల్ 27 వరంగల్ లో 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్డుతుందని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని,కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని,మళ్ళి తెలంగాణ లో కేసీఆర్ పాలనే రావాలని అన్నారు.

**ఆటో కార్మికుల ఆర్థిక సాయం**

ఈ యొక్క సమావేశంలో సభకు సంబంధించిన ఖర్చుల నిమిత్తంగా 5000 /- రూపాయలను బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కి మల్లాపూర్ మండలం ముత్యంపేట ఆటో కార్మికులు అందచేశారు.అంతే కాకుండా మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మల్లాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు సభ ఖర్చుల కోసం కొంత నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి ,కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి

**-ఈనెల 13న హైదరాబాదులో ధర్నా విజయవంతం చేయాలి**

**-మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 10 :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని మెట్ పల్లి మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఆయన మెట్ పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్నం రెండు గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు, అనుబంధ సంఘ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయ న్నారు. ఈ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వచ్చిందన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అమలు చేసిందని, మోదీ ప్రభుత్వం ముస్లింలను అణగదొక్కేందుకు ఈ చట్టాలను సవరణలు చేయాలని చూస్తు న్నదని, దీనిని ఉపసంహరించు కోవా లని డిమాండ్ చేశారు. కాగా అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్ షేక్ షాహిద్ హుస్సేన్ సయ్యద్ సిరాజుద్దీన్ మహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

**-ఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేందర్**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (10) :** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయ్యలని ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్ అన్నారు. జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామం లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులను అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్గ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పిం చిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తు రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడు తున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాం గంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశు ద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమా న్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాల న్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేస్తామ న్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి ,ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీనాయకులు నల్ల రామ్ రాజ్ ,వెల్పుల సుగుణ కర్ ,పోనుగంటి వెంకట్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

**-అధ్యక్షులుగా మీర్జా అజిజుల్లా బేగ్**



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 10 :** పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం జరిగింది. ఎలక్షన్ అధికారి తరి రాజశేఖర్ అధ్యక్షతన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు జరిగాయి ఫలితాల్లో భాగంగా అధ్యక్షులుగా మీర్జా అజిజుల్లా బేగ్ (తోఫిక్), ఉపాధ్యక్షులుగా సంగర్తి రవి, కార్యదర్శిగా ఎండి వాజిద్, సహాయ కార్యదర్శిగా నేరెళ్ల నరేష్, క్యాషియర్ గా సయ్యద్ అబిద్, సలహాదారులుగా కాదాసు శ్రీనివాస్, ఎండి కాసిం, మరియు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, అభివృద్ధి దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష ప్రమాద బీమా పథకాన్ని మున్సిపల్ కార్మికులకు చేయించిన కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 10 :** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ మున్సిపల్ కార్యాలయంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం మరియు ప్రధానమంత్రి సురక్ష ప్రమాద బీమా పథకాన్ని మున్సిపల్ కార్మికులకు చేయించినారు కమిషనర్ మాట్లాడుతూ 18 నుండి 55 సంవత్సరాల లోపు ఉన్నవారు సంవత్సరానికి రూపాయలు 436 & 20 ప్రమాద బీమా చేయించు కున్నచో రెండు లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చును ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపినారు మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటా మని తెలిపినారు ప్రతి నెలకు ఒకసారి పారిశుద్ధ్య కార్మికులకుహెల్త్ చెకప్ చేయిస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ శ్రీకాంత్ ముజీబ్ సిఒస్పి బి గంగాజల నిజాం అశోక్ వీ నరేష్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాల్లో సీట్ సాధించిన ఐదుగురు విద్యార్థు లను మండల విద్యాధికారి బోన గిరి ప్రభాకర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థు లలో మానసిక ఒత్తిడిని తగ్గించి నాణ్యమైన విద్యను అందించే దుకు కృషి చేస్తున్నాయని పేర్కొ న్నారు. తల్లిదండ్రులు తమ పిల్ల లను ప్రభుత్వ పాఠశాలల్లోనే చే ర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగరాజు, సహోపాధ్యాయురా లు రోజా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (10) :**
అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గురువారం ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో చంద్రశేఖర్ ను కలిసి ఏప్రిల్ 14న రాబోవు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని వినతిపత్రం అంద జేశారు. ప్రతిగ్రామంలో ఉత్సవాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో



నిర్వహించేలా గ్రామఅధికారులకు ఉత్తర్వులుజారీచేయాలని కోరారు. ప్రతిగ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాలకు కలర్ వేయించి, జయంతి రోజున జరిగే ఖర్చులు గ్రామసంఘాల ద్వారా కాకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చూడాలని ఎంపీడీవో వినతి పత్రం సమర్పించారు.ఎంపిడిఓ సానుకూలం గా స్పందించి మండలంలోని అన్ని గ్రామాలలో అవసరమైన విగ్రహాలకు కలర్లువేయించి అధికారికంగానే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తానని హామీఇచ్చారు. ఈకార్య క్రమంలో కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ రుద్ర,ప్రధాన కార్యదర్శి ఆనంద్,మాలసంఘం మండలఅధ్యక్షులు కారంఇంద్రయ్య,ఉపాధ్యక్షుడు రవి, జాయింట్ సెక్రెటరీ వినోద్,దశరథం నారాయణ,అజిత్,నగేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

**-ఎంపీడీవో వెంకటేశ్వరరావు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 10 :** గ్రామీణ ప్రాంతాల్లో నాణ్య మైన విద్యనందించే ప్రభుత్వ పాఠశా లల్లోనే తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ విద్యను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల పైడిపల్లిఉపాధ్యా యులు ముద్రించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని గురువారం మండల పరిషత్ కార్యాల యం లో మండల విద్యాధికారి బోన గిరిప్రభాకర్, ప్రాథమిక పాఠశాల పైడిపల్లి ప్రధానోపాధ్యాయులు తులసి, ఆగమయ్యలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ప్రభు త్వ పాఠశాలల్లో అందించేఉచిత నాణ్యమైన విద్య, వివిధ రకాల సౌకర్యాలను గ్రామంలోని విద్యా ర్థులందరూ వినియోగించుకోవా లనిఅన్నారు.ముందస్తుకరపత్రం ద్వారా తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించేలాతల్లిదండ్రు లను చైతన్య పరిచే కార్యక్రమం చేపట్టడం



హర్షనీయమని,వచ్చే విద్యాసంవత్సరం లో అధికసంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరేలా ప్రతిఒక్కరు కృషిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపా డాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు సూచించారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 10 :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం కోరుట్ల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్లతో వంట పొయ్యితో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు



జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారుల పై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు, పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడు తుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల తో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్. మహిపాల్ నాయక్, నాయకులు కుంచం శంకర్ , ఎం ఏ. ఇబ్రహీం, రజియా సుల్తానా, బాబురావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారు, విక్రయించిన చట్టపరమైన చర్యలు

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 10 :** నాటు సారా తయారు చేసిన, విక్రయించిన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ అన్నారు.గురువారం రాయికల్ మండలంలోని కొత్తపేట,మూటపల్లి, వస్త్రపూర్,తాట్లావాయి గ్రామాలలో ఉదయం 4 గంటలనుండి నాటుసారాయి రవాణా చేస్తున్నారానే



సమాచారంతో ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది రూట్ వాచ్ నిర్వహించగా ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలి స్తున్న ఇరువురిని పట్టుకున్నట్లు తెలిపారు.వారినుండి (10) లీటర్ల సారాయి,రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.తాట్లావాయి గ్రామానికి చెందిన బాణావత్ శ్రీను నుండి (5)లీటర్ల సారాయి, ద్విచక్ర వాహనం ని వస్త్రపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ వెంకటేష్ నుండి (5) లీటర్ల సారాయి ని ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సారాయి రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి తయారీ వివరాలను తెలుసుకుంటానని తెలిపారు.ఇట్టి దాడులలో ఎస్ఐ రాజేందర్, సిబ్బంది కిషోర్,రమేష్, కిరణ్,బీరయ్య,దేవేందర్ లు పాల్గొన్నారు.

## బీర్‌పూర్‌లో పోషణ పక్షం ఉత్సవాలు



**చురకలు విలేకరి, బీర్‌పూర్ ఏప్రిల్ 10 :** బీర్పూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున సెక్టర్ సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, తల్లులకు పోషకాహారం గురించి ఐరన్ కాల్షియం మిల్లెట్స్ అనుబంధ ఆహారం మొదలగు పోషక ఆహారం, వాటి విలువల గురించి తల్లులకు సలహాలు సూచనలు ఇచ్చారు. గర్భిణీ దశ నుండి వెయ్యి రోజుల వరకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి మరియు ఆరోగ్యం గురించి ఆరోగ్య పరీక్షల గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఈరోజు విహెచ్ఎండి కార్యక్రమంలో భాగంగా బాలామృతం టీచర్ పంపిణీ చేశారు .గర్భిణీలు, బాలింతలు, తల్లుల చేత పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. బాలింతల గృహ సందర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సత్య, సోనా, గోదావరి, పద్మ ,ఆయాలు ,గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, తల్లులు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## విప్ అడ్లూరిని కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 10 :** ధర్మపురి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని విప్ అడ్లూరి అభినందించగా, కార్యవర్గ సభ్యులు విప్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అలుక వినోద్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, ఉపాధ్యక్షులు బందెల రమేష్, సంయుక్త కార్యదర్శి గూడ జితేందర్ రెడ్డి, ట్రెసారర్ జాజాల రమేష్,స్పోర్ట్స్ సెక్రటరీ బత్తిని ఇంద్రకరణ్, లైబ్రరీ సెక్రటరీ సుంకే రాజు, అప్పల నిరంజన్, ఓరుగంటి చందు, జూనియర్ కార్యవర్గ సభ్యులు కస్తూరి శరత్, మాజీ అధ్యక్షులు రౌతు రాజేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై గర్భిణులకు అవగాహన



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 10 :** గర్భిణులకు రక్తహీనత పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి గురువారం అవగాహనా కల్పించారు. పట్టణంలోని ఝాన్సీ రోడ్డు లోగల అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలో ఐరన్ లోపం లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి గర్భిణులకు అవగాహన కల్పించారు. జన్మించిన శిశువుకు తల్లిపాలే శ్రీరామరక్ష అని తెలిపారు. పుట్టిన శిశువుకు వెంటనే తల్లి పాలను పట్టించాలని అందువల్ల సంపూర్ణ ఆరోగ్యంగా పెరుగుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, స్వప్న, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### వర్ష సూచన ఉన్నప్పటికీ

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా ??



**-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 :** తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యాన్ని తడవకుండా తాడిపత్రిలు సమకూర్చక పోవడం రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలిసి ఆయన కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు తక్షణం కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతి పదికన ప్రారంభించాలని, హమాలీలు, గోనే సంచులు, సుతిలి మరియు రవాణా ఏర్పాటు చేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని , ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు.ప్రతి సంవత్సరం పంట కోతల సీజన్లో అకాల వర్షాలు కురుస్తూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం మొక్కజొన్నలు తడుస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగానికి చీమకుట్టినట్టైనా లేదని ఏ రోజు కూడా ముందు జాగ్రత్తలు తీసుకున్న పాపాన పోలేదని అధికార పార్టీ మంత్రులు గానీ, శాసనసభ్యులు గాని జిల్లా అధికార యంత్రాంగం ను హెచ్చరించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

## సన్న బియ్యం పథకానికి పెరుగుతున్న ఆదరణ

**-పేదింట్లో భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 10 :** సన్న బియ్యం పథకానికి పేదల నుంచి ఆదరణ పెరుగుతోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో చలిగంటి మమత-గణేష్ దంపతుల ఇంట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణలతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పథకంపై ఆ దంపతుల అభియాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు చౌకధరల దుకాణాల్లో దొడ్డు బియ్యం పొందిన రేషన్ దారులు ఇప్పుడు సన్న బియ్యంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పథకంపై ఆదరణ లభిస్తోందన్నారు.ప్రతి నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని చేపట్టిందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే సదరు లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఇదిలా ఉండగా, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఇద్దరు అదనపు కలెక్టర్లు తమ ఇంట్లో భోజనం చేయడంపై మమత-గణేశ్ దంపతులు సంతోషం పట్టలేక తబ్బిబ్బయ్యారు.

## మూడు చక్రాల బ్యాటరీ బైక్ అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 10 :** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బోయిని సంపత్ అనే వికలాంగునికి మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బ్యాటరీతో నడిచే మూడు చక్రాల బైక్ ను అందజేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఈ బైక్ ను అప్పగించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవల రేణికుంట గ్రామానికి వెళ్లినప్పుడు బోయిని సంపత్ తన గోడు వెళ్లబోసుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన సంపత్ కాళ్లు చితికిలబడంతో నడవలేని పరిస్థితుల్లో మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సానుకూలంగా స్పందిస్తూ బ్యాటరీ బైక్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా మహిళా సంక్షేమ శాఖ నుంచి 40 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల బ్యాటరీ బైక్ ను సమకూర్చి సంపత్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, రేణికుంట గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, పార్టీ నాయకులు తమ్మనవేణి రాములు యాదవ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, కొండల్ రావు, కరుణాకర్, ఎలుక శ్రీధర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని లింగయ్య, బోయిని దివాకర్ , గోనెల మొండయ్య, బుర్ర అశోక్, బోయిని నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహాల పునర్ ప్రతిష్ట పూజలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 10 :** తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ పున ప్రతిష్ట మరి వినాయక నాగశేష నవగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఈరోజు క్షీరాదివాస హెూమం కలశ స్థాపన, పల పుష్పాదివాసం ప్రతిష్ట మూర్తులకు పంచాభిషేకం పలు పూజా కార్యక్రమా లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిమ్మా పూర్ కాంగ్రెస్ మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు గారు ఆలయ అర్చకులు వేదమంత్రోచనాలతో శాలువా కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ ఆలయ ధర్మకర్త మండలి మున్ననూరు గోవిందరావు గాండ్ల అంజయ్య గడ్డం శ్రీనివాస్ రెడ్డి రావుల మల్లేశం రావుల శ్రీనివాస్ గౌడ్ ఇజ్జగిరి శ్రీనివాస్ పరుణంది జలపతి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ కొలిపాక స్వామి రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ సుధాగొని పరుశరాములు గౌడ్ నాంపల్లి ఆంజనేయులు బుర్ర వెంకటేష్ గౌడ్ సుధగొని శ్రీనివాస్ గౌడ్ పోతుగంటి రమేష్ సాగర్ నిస్సార్ సందీప్ మహిళలు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.

## ఇంటి పన్నులు చెల్లిద్దాం గ్రామాభివృద్ధికి పాటుపడదాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ 2 బోనాల వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ కుఇంటిపన్ను కమాన్పూర్ మాజీ ఎంపీటీసీ-2 బోనాల వెంకటస్వామి చెల్లించారు.దాదాపుగా 13నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగక పోవడంతో సకాలంలో రావాల్సిన నిధులు రాక జరగాల్సిన పనులు జరుగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే మన వంతు భాద్యతగా ఇంటి పన్ను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఎంపీటీసీ కోరారు. బోనాల వెంకటస్వామి తన వంతు భాద్యతగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి పంచాయతీ పరిధిలోని తన ఇండ్లకు సంబందించిన ఇంటి పన్ను గ్రామపంచాయతీ ఇంచార్జ్ సెక్రటరీ అంబటి శంకర్ మరియు కారోబార్ సంతోష్ కు చెల్లించి రసీదు పొందారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంటి పన్నులు నల్ల పన్నులు చెల్లించాలని ఆయన కోరారు.

## చెక్కుల పంపిణీ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 10 :** శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.మండలానికి చెందిన 50 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 11,56,500 రూపాయల విలువ గల చెక్కులతోపాటు 132 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సహాయాలతో లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కె.పద్మ, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు సదానందంతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన ఎమ్మెల్యే,మార్కెట్ కమిటీ చైర్మన్



చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 10: ఐకెపి మరియు ప్యాక్స్ వారి వరిధాన్య కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్.. మెట్ పల్లి మండలం రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, మెట్లచిట్టాపూర్,ఏయస్ఆర్ తండా గ్రామాల్లో ఐకేపీ & ప్యాక్స్ వారి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలని ఎమ్మెల్యే సంజయ్ ప్రారంభిం చారు. రైతులు శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ గోన గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య కారంపొడి దుకాణానికి అనుమతి ఇవ్వొద్దు

**-ఇస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం**
**-ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**-జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 10 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై ఎస్ ఆర్ కారంపొడి దుకాణము ప్రారంభానికి సిద్ధంగా ఉంది... జనవాసాల మధ్య కారంపొడి అమ్మడం సరి కాదని చుట్టుపక్కల వారు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కారంపొడి దుకాణం జనువాసాల మధ్య ఉంటే గాలి ద్వారా ఇండ్లలోకి కారంపొడి కొట్టుకు వచ్చి పిల్లలు పెద్దలు తీవ్ర ఇబ్బందులతో పాటు కామారెడ్డి సిరిసిల్ల ప్రధాని రహదారి పై వచ్చి పోయే వాహనదారులు కూడా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున అధికారులు వెంటనే ఎస్ఆర్ కారం పొడి వ్యాపారిపై చర్యలు తీసుకో వాలని కాలనీవాసులు కోరుతున్నారు.కారంపొడి దుకాణం జనవాసాల మధ్య అధికారులు అనుమతిస్తే జిల్లా కలెక్టర్కు అధికారులపై ఫిర్యాదు చేస్తామని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాలనీవాసులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కారంపొడి దుకాణముకు అనుమతి ఇవ్వవద్దని గ్రామానికి దూరంగా అనుమతి ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# గులాబీ రజతోత్సవ సభ.. ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తుంది

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**
**-ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎర్రబెల్లి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 :** హుస్నాబాద్ నియోజక వర్గం పరిధిలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న కెసిఆర్ హాజరయ్యే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఏర్పాట్లను ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం స్థానిక మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎంపీ ఎల్ రమణతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నాడు ప్రజల్లో ఉద్యమస్ఫూర్తి రగిలించి కెసిఆర్ తెలంగాణ తెచ్చారని.. నేడు మరోసారి కాంగ్రెస్ పార్టీ దుష్ట పాలనకు వ్యతిరేకం గా ఉద్యమ శంఖారావాన్ని కెసిఆర్ పూరిస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని వల్లకాడులా మార్చిందని ఆయన మండిపడ్డారు.అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని, ప్రజలు దిక్కుతోచని వారయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి రాష్ట్రం దివాలాతీసిందని ప్రచారం చేస్తున్నారని, నాడు కెసిఆర్ అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయలేదా అని ప్రశ్నించారు. రైతులను కన్న బిడ్డల మాదిరిగా కెసిఆర్ చూసుకున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షలాది మంది హాజరవుతారని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

**సభకు విశ్రాంత పోలీసు అధికారుల సహకారం: ఎమ్మెల్యే సతీష్ కుమార్**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి లో ఏప్రిల్ 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించడానికి, ప్రజలను క్రమ పద్ధతిలో సభకు పంపడానికి విశ్రాంత పోలీసు అధికారుల సహకారం తీసుకుంటున్నట్టు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వెల్లడించారు. 2000 మంది వాలంటీర్లను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు కూడా వాలంటీర్లుగా సేవలందిస్తారని వివరించారు. తాము అడిగిన వెంటనే భూములను బహిరంగ సభ కోసం ఉపయోగించుకునేందుకు రైతులు నిరభ్యంతర పత్రాలను అందజేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు సతీష్ కుమార్ తెలిపారు. రైతులంతా కెసిఆర్ కు సంఘీభావాన్ని ప్రకటించారని వివరించారు.హైదరాబాద్ నల్గొండ మెదక్ వరంగల్ కరీంనగర్ ఖమ్మం నిజామాబాద్ ఆదిలాబాద్ మహబూబ్నగర్ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విస్తృతమైన గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అన్ని మార్గాలకు ఎలుకతుర్తి కూడలిగా ఉన్నందునే ఈ సభాస్థలిని కేసీఆర్ ఎంపిక చేశారని తెలిపారు.ఎల్కతుర్తిలో సభ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**-గిరిజన గురుకులంలో డైనింగ్ హాల్ ప్రారంభం**
**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 10 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లోని గిరిజన మినీ బాలికల గురుకుల పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డైనింగ్హాల్ను గురువారం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థకు పెద్ద పీట వేసిం దని,గురుకుల విద్యార్థులకు డైట్ చార్జీలను,కాస్మొటిక్ చార్జీలను పెంచడం ,హాస్టల్లో మౌలిక వసతులను కల్పించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, ధర్మపురి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కూడా సిఎం మంజూరు చేయడం జరిగిందని అదే విధంగా ఒక డిగ్రీ కళాశాల, ఐటీఐ కలశాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థుల డైట్కు సంబందించి ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనంఅందించాలని, అధికారులుఎప్పటికప్పుడు గురుకులాలనుపర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు,అధికారులతో కలిసి డైనింగ్ హాల్ లో విప్ అడ్లూరిభోజనంచేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోసంబంధిత అధికారులు,పాఠశాల సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిని కలిసిన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ని మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మరియు సోషల్ మీడియాలో ఫేక్ ఫేస్బుక్ ఐడీలతో తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దీనికి గాను సిపి సానుకూలంగా స్పందించారు.

## మహనీయుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఏప్రిల్ 10 :** సిఐటియు ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల కేంద్రంలో సిఐటియు జాతీయ నాయకురాలు విమల రణదీవే జయంతి నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి మాట్లాడుతూ సిఐటియు ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయసాధన క్యాంపెయిన్ లో భాగంగా శ్రామిక మహిళల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన విమల రణదీవే చిత్రపటానికే పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.. రాష్ట్రంలో నేటికీ చాప కింద మీరు లాగా కుల వివక్ష కొనసాగుతున్నదని దళితులు మహిళలు గిరిజనులు వివక్షకు దాడులకు గురవుతున్నారని అన్నారు మతం కులం ముసుగులో కార్మిక వర్గంలో చీలిక తీసుకురావాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు వీటి పట్ల కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.. విమల రణ దివే గారి స్ఫూర్తితో అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణకుమారి జయసుధ భాగ్య (అంగన్వాడీ యూనియన్)రమ,కృష్ణ వేణి విజయ (ఆశ యూనియన్) తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకుల తరగతుల బహిష్కరణ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ పిలుపుమేరకు 12 విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులు నిన్న హైదరాబాదులోని హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నందు సానుకూల వాతావరణంలో ఉద్యోగ భద్రత మరియు సెవెంత్ పే స్కేల్ అమలులో భాగంగా నిరసన తెలియజేయడానికి వెళ్లిన 800 కాంట్రాక్ట్ అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన అధ్యాపకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. దీనికి నిరసనగా స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో గురువారం తరగతులను బహిష్కరించడం జరిగింది. దీనికి నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు మద్దతు పలకడంతో ఈ నిరసన విజయవంతమైంది.శాతవాహన యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ యాట ప్రసాద్, డాక్టర్ రవి, డాక్టర్ రమేష్,రెడ్డి అజయ్ కుమార్, యాదయ్య,శ్యాం ప్రసాద్, డాక్టర్ సుధ, రవీందర్, శ్రీనివాస్లు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ అడ్వయిజరీ కమిటీ నియామకం

**-సంవత్సరం లోగా ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి**
**-గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం**
**-కమిటీలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒ మాజీ మంత్రి, ఒ మాజీ ఎమ్మెల్యే**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం జి.ఓ. విడుదల చేశారు. రెండేళ్ల కాలపరిమితి గల ఈ కమిటీ చైర్మన్ గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డి లను నియమించారు. జిఎడి ప్రోటోకాల్, ఎన్నారై విభాగానికి చెందిన జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ అధికారి కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. కమిటీలో గౌరవ సభ్యులుగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ లను నియమించారు. గల్ఫ్ వలసలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసీ కార్మిక నాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, డా. లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారా గౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు.

**సీఎం హామీ నేపథ్యంలో...**

గత సంవత్సరం ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ తాజ్ దక్కన్ లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని అల్పాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళ, పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఈ కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శిస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా... సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) రూపకల్పన తో పాటు, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమ బోర్డు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

# త్రాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**రామ కిష్టయ్య సంగన భట్ల**

వేసవి కాలంలో త్రాగునీటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, తగు జాగ్రత్తలు తీసుకో గలమని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం ధర్మపురి మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నూతన వాటర్ ట్యాంకర్లను ప్రారంభించి కమలాపూర్ ఇందిరమ్మ కాలనిలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖాన, చిల్డ్రన్స్ పార్కులను పరిశీలించి, అమృత్ నల్లా పైప్ లైన్



పనులను ప్రారంభించి జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియా ప్రతినిధులతో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...తలపున గోదావరి ఉన్నా , గత ప్రభుత్వంలో ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు ఎక్కడో ఉన్న డబ్బా నుండి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని, కానీ తాను గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో ధర్మపురి మున్సిపల్ లో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సమావేశమై చర్చించడం జరిగిందని వివరించారు. డబ్బాలో మోటార్ల నిర్వహణ సరిగా లేక నీటి సరఫరా ఆగిపోతే మొదట ఇబ్బంది జరిగేది ధర్మపురికే, కనుక దాని నిర్వహణకు కొత్త మోటార్ల కొనుగోలుకు కోటి రూపాయల ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని, మాజీ మంత్రివర్యులు రత్నాకర్ రావు బోలి చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి ధర్మపురి ప్రాంతానికి నీటిని ఇచ్చే ఆలోచన చేసినప్పటికీ, గత పాలకులు మిషన్ భగీరథ పథకం పేరున దాన్ని పక్కకు పెట్టడం జరిగిందని, ధర్మపురి మున్సిపల్ లో గాని ధర్మపురి నియోజక వర్గంలో గానీ త్రాగు నీటికి ఎక్కడ ఇబ్బంది కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,దాని కొరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అంది స్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేష్**

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 10 :** ఈనెల 27న జరిగే చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేష్ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు నాడు టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవిం చిందని, 2014లో స్వరాష్ట్రాన్ని మాజీ సీఎం కేసిఆర్ నాయకత్వంలో



సాధించిన తర్వాత పదేళ్ల పాటు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ తీర్చిదిద్దడానికి అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ సీఎం కేసిఆరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ పాత రోజులు వచ్చాయని, కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రంలోని భూములను అమ్ముతున్నారని, అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. ఏప్రిల్ 27న వరంగల్ సభకు బయలుదేరే నాయకులు ముందుకు పార్టీ జెండాను ఆవిష్కరించి, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హజరు కావాలని, జగిత్యాల నియోజక వర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఆనందావు, మహిపాల్రెడ్డి, గంగారెడ్డి, కమలాకర్రావు, రాజన్న, తిరుపతి. పూదరి శ్రీనివాస్,చందు, పోచమల్లయ్య, సురేష్, శ్రీనివాస్,రాజు, వెంకటేష్, గంగాధర్, గోపాల్, సైఫ్, అంజన్న, శ్రీను, దర్శన్, బందెల రెడ్డి, రాకేష్, శివ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రతి పని వారలకు న్యాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** ప్రజా ప్రభుత్వంలో ప్రతి పని వారలకు న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.చెన్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కాటమయ్య కిట్ల పై శిక్షణను పూర్తిచేసుకుని అర్హత సాధించిన గౌడ కులస్తులు 70 మందికి కాటమయ్య కిట్ల పంపిణీ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేశారు, అనంతరం చెన్నూర్ మండలం ఒత్కులపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సహిదాన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 :** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుభాష్ నగర్ మెయిన్ రోడ్డులో గల హనుమాన్ టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభమై 1,2,20,23 డివిజన్ల మీదుగా రెడ్డి గార్డెన్ వరకు కొనసాగింది.ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ పాదయాత్ర లో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,తాజా మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశం,మెతుకు కాంతయ్యా,అనిల్, అటెపు వేణు,లింగమూర్తి,జంగపెల్లి మల్లయ్య,కాశెట్టి శ్రీనివాస్, దామోదర్, గుండటి శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-2 ఉపతల గనిలో పర్యటించిన సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 10 :** రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గనిని గురువారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఎం.సి. ఫర్గెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి. డంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉపరితల గని ఆవరణలో ప్రతిపాదిత నీటి తొట్టిలను ఏర్పాటుచేసే స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు.వారితోపాటు డీ.ఎఫ్.ఓ. శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్ తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో సిబ్లింగ్స్ డే వేడుకలు

చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 10 : ప్రేమ ఆప్యాయతల ద్వారా సమాజంలో శాంతియుత వాతావర్ణం నెలకొంటుందని మరియు అభివృద్ధి సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలలో జాతీయ సిబ్లింగ్స్ (తోబుట్టువులు) దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోబుట్టువుల దినోత్సవం ద్వారా ఆనందాన్ని పెంపొందించవచ్చని మరియు కుటుంభంపట్ల భాధ్యతాయుతంగా వ్యవహరించేయవచ్చని తెలుపుతూ గృహాలలో సంతోషాన్ని



ఇచ్చేది తోబుట్టువులే అని మరియు వారిని ఆప్యాయతగా చూడడం ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించ గల్గుతామని చెప్పారు. ప్రపంచం వ్యాప్తంగా వేడుకగా జరుపుకునే ఈ దినోత్సవం మన దేశంలో సైతం ఉత్సాహంగా ఉల్లాసంగా తోబుట్టువు లందరు ఒక చోట సమూహంగా ఏర్పడి చాలా వైభవంగా నిర్వహించు కుంటారని గుర్తు చేశారు. మన దేశంలో సాంప్రదాయ పండుగైన రాఖీ పండుగ మాదిరిగానే ఈ దినోత్సవాన్ని ఉత్సవం లా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ ఆనవాయితి ద్వారా ప్రేమ ఆప్యాయతను పెంపొందిస్తూ సోదర భావాన్ని చాటుతున్నామని చెప్పారు. వేడుకలలో బాగంగా చిన్నారులు ప్రదర్శించినటువంటి బాహి.. బహన్ హమారా బాహిబహన్, అన్నదమ్ముల మరియు అక్కచెల్లెల అనుబంధం జన్మజన్మల సంబంధం నృత్యాలు ఆలోచింపచేశాయి మరియు పాఠశాల యాజమాన్యం వారు అందరికి గ్రీటింగ్ కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు మరియు పాఠశాలను అందంగా తీర్చిదిద్ది వేడుకలను రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు, స్మార్ట్ టివి సదుపాయం

**-మంత్రి శ్రీధర్ బాబు**

చురకలు ప్రతినిధి కమాన్ ఏప్రిల్ 10 : రాష్ట్రం లోని 33 జిల్లాల్లోని ప్రతి ఇల్లు, కార్యాలయానికి తెలంగాణా ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు కల్పించనున్నట్లు ఐటీ, పరిశ్రమల మంత్రి డీ.శ్రీధర్ బాబు వెల్లడించారు. బేగంపేటలో గురువారం నాడు టీ ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంబించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కేబుల్ ఆపరేటర్ల సహకారంతో లాస్ట్ మైలు వరకు టివి ఛానెల్స్ సదుపాయాలు కూడా కల్పిస్తామని తెలిపారు. టీవీ సెట్లను కంప్యూటరు మానిటర్‌గా వినియోగించుకుని విద్యార్థులు ప్రయోజనం పొందేలా టెక్నాలజీ రూపొందించినట్టు శ్రీధర్ బాబు చెప్పారు. 'టీ ఫైబర్ ఇప్పటికే 424 మండలాల్లోని 8,891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేసింది. మరో 7,187 పంచాయతీలు సేవలు అందుకోవటానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్టివిటీ కల్పించాం. 2027 నాటికి 60 వేల కార్యాలయాలను అనుసంధానం చేస్తాం. టీ ఫైబర్ ఇకపై T-NxT పేరుతో సేవలు అందిస్తుంది. కార్యక్రమంలో వ్యాపార భాగస్వాములతో 9 అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి'. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు టీ ఫైబర్ కొత్త లోగోను ఆవిష్కరించారు. 'తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన



డేటాను సురక్షితంగా ఉంచగల సావరిన్ క్లౌడ్ ను మంత్రి ప్రారంభించారు. కేవలం వైర్లను జత చేయటం కాదు. ప్రజలను, వాళ్ళ ఆలోచనలను, అవకాశాలను కలుపుతున్నాం అని మంత్రి ప్రకటించారు. టీ ఫైబర్ కోసం కొత్త విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. తెలంగాణా ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా శ్రీధర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ పన్నీర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రకు

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు



**-కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్,10 : చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12వ తేదీ శనివారంనాడు కరీంనగర్ లో నిర్వహించనున్న శ్రీ వీరహనుమాన్ విజయ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాట్లు చేయనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, టౌన్ ఏసీపీ కార్యాలయంలో గురువారంనాడు డివిజన్ లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ యాత్ర కరీంనగర్లోని వైశ్య భవన్ ప్రక్కన గల రామాలయం నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్ , టవర్ సర్కిల్ ,గంజ్ రోడ్, రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా,కమాన్ రోడ్ మీదుగా, బస్టాండ్ ,తెలంగాణ చౌక్,ఐబీ చౌరస్తా,కోర్ట్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా ,గాంధీ స్టాట్యూ తిరిగి రామాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నిర్వహించు ఈ యాత్రకు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీసు కమీషనర్ తెలిపారు. బందోబస్తులో భాగంగా స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ , మొబైల్ పెట్రోలింగ్ , అవసరమైన చోట రూఫ్ టాప్ లతో పాటు సున్నితమైన ప్రాంతాల్లో పికెట్ లు కూడా ఏర్పాటు చేస్తున్నామని కమీషనర్ తెలిపారు. ఈ యాత్రలో సీసీ కెమెరా ల పర్యవేక్షణతో పాటు పోలీసు డ్రోన్ లను వాడనున్నామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రద్దీ వుండే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లింపు చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. యాత్ర నిర్వహించు మార్గం అంతా పోలీసు కమీషనర్ గురువారంనాడు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ తో పాటు అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, ఏసీపీ లు వెంకటస్వామి టౌన్,యాదగిరిస్వామి ట్రాఫిక్,టౌన్ ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్,సృజన్ రెడ్డి,జాన్‌రెడ్డి , ఖరీముల్లాఖాన్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 10 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం ధర్మపురి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి



పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పైన భవనం రెండు కోట్ల తో నిర్మిస్తున్న పనులను 70శాతం పూర్తయిందని ఇంకా 30శాతం పనులను తుది దశకు రెండు నెలల్లో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు పనులను వేగవంతం పెంచాలని పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులు ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను తొలగించాలి ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్ ఎమ్మార్వో కృష్ణ చైతన్య. ఎంపీడీవో డి సి హెచ్ ఎస్ రామకృష్ణ హెల్త్ సూపర్ డెంట్ రవి కాంట్రాక్టు సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ ఆస్పత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చిన్న హనుమాన్ జయంతి

**-తరలివస్తున్న ఆంజనేయ స్వామి దీక్షాపరులు**

చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 10 : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను నేటి నుండి మూడు రోజుల పటు నిర్వహించనున్నారు. ప్రతి ఏటా చైత్ర శుద్ధ పూర్ణమి రోజున ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితగా వస్తున్నాయి. ఈ నేపథ్యం లో ఆలయం లో నేటి నుండి మూడు రోజులపాటు అనగా 11 నుండి 13 వరకు ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించనున్నారు.

**తరలివస్తున్న దీక్ష పరులు....**

అత్యంత నియమ నిష్ఠాలతో ఆంజనేయ స్వామి దీక్షలు తీసుకోని పాటించిన ఆచరించిన దీక్షలను చిన్న హనుమాన్ జయంతి రోజున కొండ గట్టులో మల విరమణ చేస్తుంటారు. ఈ క్రమంలో కొండగట్టుకు అంజెనయ స్వాముల రక ప్రారంభమయ్యింది.



ఉత్సవాల్లో తోలి రెండు రోజులు దీక్ష పరుల రాక సాధారణంగానే ఉంటున్నప్పటికీ జయంతి ముందు రోజు అర్ధరాతి ఒక్కసారిగా వరదలా అంజన్న స్వాములు తరలి వస్తారు. మూడు రోజుల్లో రెండు నుంచి మూడు లక్షల వరకు దీక్ష స్వాములు కొండగట్టుకు తరలి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

**పూర్తి కాని ఏర్పాట్లు.....**

జయంతి ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ నేటికీ అసంపూర్తి గానే ఉన్నాయి. ఆలయం పరిసర ప్రాంతాల్లో చలువ పందిళ్ళ నిర్మాణ ఇంకా కొనసాగుతూనే ఉంది. పారిశుధ్య పనులు సైతం అస్తవ్యస్తంగా ఉన్నాయి. జయంతికి ప్రత్యేకంగా నియమించే పారిశుద్య కార్మికుల జాడే కనిపించడం భక్తుల ఏర్పాట్లను కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రఘు చందర్, ఈఓ శ్రీకాంత్ రావు పరిశీలించారు.

